**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేదీ : 17 జూలై, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : ఖాళీల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగులందరికీ నెలకు రూ.2000లు భృతి చెల్లించాలని కోరుతూ...**

రాష్ట్ర విభజన నాటికి 1.42 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కమలనాథన్ కమిటీ చెప్పిన విషయం మీకు విధితమే. ఈ నాలుగేళ్లలో వివిధ శాఖలలో పదవి విరమణ ద్వారా ఏర్పడిన ఖాళీ పోస్టుల సంఖ్య 70 వేలు. మొత్తం 2.12 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం ఎపిపిఎస్సీ ద్వారా 4009 ఉద్యోగాలు భర్తీ చేసింది. వీటితోపాటు పోలీసు శాఖలో 5991, డిఎస్సీ ద్వారా 8926 మొత్తం 18,926 పోస్టులు మాత్రమే భర్తీ చేశారు.

ప్రతి ఏడాది డిఎస్సీ నిర్వహిస్తామని మీరు ఎన్నికల్లో చేసిన వాగ్దానం అమలు జరగలేదు. 2014లో 8926 పోస్టులను మాత్రమే భర్తీ చేశారు. విద్యాశాఖమంత్రి గతేడాది 22,814 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, తరువాత 19,468 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పి చివరకు 10,351 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించారు. ఇప్పుడు ఆ ప్రకటించిన వాటికి కూడా ఆర్థికశాఖ అనుమతి లేదని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన 860 ప్రత్యేక కేటగిరి (ఐఇడిఎస్ఎస్) పోస్టులను భర్తీ చేయలేదు. గురుకులాల్లో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఇంటికొక ఉద్యోగం ఇవ్వలేని పక్షంలో నిరుద్యోగభృతి రూ.2000 ఇస్తామని వాగ్దానం చేశారు. ప్రభుత్వ సాధికార సర్వే చెప్పిన 10వ తరగతిపైన చదువుకున్న 34 లక్షల మంది నిరుద్యోగులకు భృతి ఇవ్వాల్సి వుండగా డిగ్రీ/ డిప్లొమో చదివిన 10 లక్షల మందికి మాత్రమే రూ.1000లు భృతి ఇస్తామంటున్నారు.

ఈ నాలుగేళ్ళలో రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను దృష్టిలో ఉంచుకొని వివిధ శాఖల్లో ఖాళీగా వున్న 2.12 లక్షల పోస్టులు, టిటిడిలో ఖాళీగా వున్న 6,700 పోస్టులు భర్తీ చేయడానికి అవసరమైన నోటిఫికేషన్లను వెంటనే విడుదల చేయాలని, గ్రూప్–2 ఎగ్జిక్యూటివ్ పోస్టులను గ్రూప్–1లో విలీనం చేయకుండా పాత పద్దతిలోనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, పంచాయతీ కార్యదర్శి పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించేంత వరకు 10వ తరగతి పైన చదివిన నిరుద్యోగులందరికీ నెలకు రూ.2,000లు భృతి కల్పించాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి